# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక


ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 06 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 343 పేజీలు 08 వెల : 6/-


# సోషల్ మీడియా దోషుల్ని వదలొద్దు

## లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత సదస్సులో సీఎం

- బాలల భద్రత జాతీయ బాధ్యత
- సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ సుజోయ్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"న్యాయమంటే కేవలం శిక్షలు విధించడమే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించడం. లైంగిక దాడుల బాధిత చిన్నారులకు అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకోవడమే కాదు.. వారు తమ బాల్యాన్ని తిరిగి పొందడానికి అందరూ ప్రయత్నించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలు, మహిళల రక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. సోషల్ మీడియా విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, దానిని దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపాల్సిన అవసరం లేదని, దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. లైంగిక దాడులకు గురైన చిన్నారుల రక్షణ, భద్రత విషయమై శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో సదస్సు జరిగింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి, నల్సార్ అధ్యక్షుడు జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించిన ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైంగిక దాడుల బాధితులైన చిన్నారులకు అన్ని దశల్లో అండగా ఉంటామని, వారి బాల్యాన్ని మళ్లీ వారికి అందించడానికి అన్ని శాఖల సిబ్బంది మానవతా దృక్పథంతో పని చేయాలని కోరారు. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, ఇతర భాగస్వామ్య సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "న్యాయం అనేది కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ చిన్నారులకు అందాలి. పోలీసు స్టేషన్ నుంచి బాలల సంక్షేమ కేంద్రాల వరకు అన్నిచోట్ల పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలి. బాలికలు, మహిళల రక్షణ కోసం ఇప్పటికే తెలంగాణలో భరోసా ప్రాజెక్టు అమల్లో ఉంది. దీనికి అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలూ అందిస్తున్నాం" అని వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న భరోసా కేంద్రం చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిందని, ఈ సేవలను అందిస్తున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందని తెలిపారు. లైంగిక దాడులకు సంబంధించిన కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా ఆయా చిన్నారులకు సంపూర్ణ రక్షణ కల్పించి, వారిలో విశ్వాసాన్ని పెంపొందించి మళ్లీ సాధారణ జీవితానికి అలవాటు పడేలా ఈ కేంద్రాలు అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నాయని తెలిపారు. "పోక్సో, జువైనల్ చట్టాలు ప్రగతిశీల సాధనాలుగా పని చేస్తున్నాయి. అయితే, ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు, రక్షణకు సంపూర్ణ సహాయకారిగా ఈ చట్టాలు ఉండాలి" అని సూచించారు. చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు నిర్దేశించారు. 'వాయిస్ ఫర్ ది వాయిసలెస్' అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం అవసరమని అంటూనే.. ఎంతో కీలకమైన అంశంపై ఈ సదస్సు నిర్వహించిన తెలంగాణ పోలీసులకు, ఇతర నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.



# 100 సీట్లు పక్కా..

## బిజెపి రాష్ట్ర నూతన రథసారధి రాంచందర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లను కై వసంచేసుకుని అధికారంలోకి పక్కాగా వస్తాం..'అని బిజెపి రాష్ట్ర నూతన రథసారధి రాంచందర్ రావు ధీమాగా అన్నారు. అదేవిధంగా పదిహేను లోక్‌సభ స్థానాలనూ సునాయసంగా కైవసం చేసుకుంటామని ఆయన తె లిపారు. ఇటీవల బిజెపి అధ్యక్షునిగా నియమితులైన రాంచందర్ రావు శనివారం పదవీ బా ధ్యతలు స్వీకరించారు. అనంతరం రాంచందర్‌రావు విలేఖరుల సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్, బిజెపిలపై ధర్మయుద్ధం ఆరంభమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో వంద సీట్లతో ప క్కాగా అధికారంలోకి రాబోతున్నామని ఆయ న ధీమాగా చెప్పారు. అయితే కాంగ్రెస్ వంద సీట్లు గెలవబోతున్నదని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ బిజెపి వంద సీట్లతో అధికారంలోకి రా బోతున్నదని ఖర్గే చెప్పబోయి పొరపాటును నో రు జారి కాంగ్రెస్ అని అన్నారని రాంచందర్ రావు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీపై వి మర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను పారదోలేందుకే 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అని లోగడ బిజెపి జాతీయ నాయకత్వం పిలుపుఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఇక్కడ కూడా కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ముక్త్ తెలంగాణ అని పిలుపు ఇస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ను రాష్ట్రం నుంచి సాగనంపేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఏఐసిసి అంటే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కాదని, ఆల్ ఇండియా ఛీటింగ్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన దుయ్యబట్టారు.

స్థానిక పోరులో చుక్కలు చూపిస్తాం.. : తొలుత తమ లక్ష్యం స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం అని ఆయన తెలిపారు. స్థానిక పోరులో కాంగ్రెస్-, బిఆర్‌ఎస్‌లకు చుక్కలు చూపిస్తామని ఆయన ధీమాగా చెప్పారు.

మిగతా 6లో..

# నేను రెడీ..

## రైతులకు ఎవరేం చేశారో చర్చిద్దాం



- ప్లేస్, డేట్, టైం నిర్ణయించి చెప్పండి
- ప్రిపరేషన్‌కు 72 గంటల టైం ఇస్తున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్‌కు కేటీఆర్ సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులకు ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధపడేందుకు 72 గంటల టైం ఇస్తున్నట్టు చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చింది కేసీఆర్ అని రాష్ట్రంలో ఏ రైతును అడిగినా చెబుతారని తెలిపారు. గురువు చంద్రబాబు కోసం ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు పారిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ముమ్మాటికీ కోవర్టేనని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో చర్చించేందుకు కేసీఆర్ అవసరం లేదనీ, తాను సరిపోతానని చెప్పారు. సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి లేదా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ లేదా కేసీఆర్ సొంతూరు చింతమడక, ఆయన ప్రాతినిధ్యం వహించే గజ్వేల్‌లో ఎక్కడికైనా వచ్చేందుకు రెడీ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వచ్చినా సరే 8న ఉదయం 11 గంటలకు చర్చిద్దామన్నారు. స్థలం, సమయం, తేదీ రేవంత్ రెడ్డి ఇష్టమనీ, తమ పార్టీ తరపున సవాల్‌ను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను భారతదేశంలో నెంబర్‌వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 9 ఏండ్ల కాలంలో సుమారు 9 బిలియన్ డాలర్ల డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన కేసీఆరే రైతు రాజ్యం తెచ్చారని తెలిపారు. రైతులకు పెట్టుబడి, ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చారని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులను నింపారని, చెక్‌డ్యామ్‌లు నిర్మించారని, గోదావరి నీళ్లతో కూడెల్లి, హల్దీ, మంజీరా వాగులను నింపారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యమంటే కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులతో నిలబడడమే అనే పాత రోజులను మళ్లీ రేవంత్ రెడ్డి తెచ్చారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు, విత్తనాల కోసం రైతులు యుద్ధం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులను పంచడం కూడా చేతగాని రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లాంటి నాయకుడితో చర్చకు సిద్ధపడితే జనం నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో దేశమంతా అతలాకుతలమవుతుంటే రూ.7,500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెట్టి చివరి గింజ వరకు కొని రైతుల కడుపు నింపింది కేసీఆర్ కాదా? రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ కాదా? రైతు బీమా ప్రీమియం చెల్లించకుండా మూడు నెలల నుంచి తప్పించుకు తిరుగుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అంటూ కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

మిగతా 6లో..

# మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలని ఆలోచన చేస్తున్నామని రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీంతోపాటు కొత్త, పాత అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లకు స్టాంప్ డ్యూటీ ప్రస్తుతం ఒకే విధంగా ఉందని, పాత అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకుని స్టాంప్ డ్యూటీ తగ్గించే యోచనలో ఉన్నామని పేర్కొన్నారు. భారతీయ స్టాంప్ చట్టం-1899ని అనుసరించి త్వరలో తెలంగాణ స్టాంప్ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. సవరణ బిల్లు-2025పై శనివారం సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ స్టాంప్ చట్టం-1899 ప్రకారం తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లు, 26 ఆర్టికల్స్‌ను సవరించేందుకు 2021లో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపినట్లు తెలిపారు. ఈ బిల్లుపై కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలపై సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో సవరణ బిల్లును వెనక్కి పంపిందన్నారు. ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాత బిల్లు స్థానంలో కొత్త బిల్లు తెస్తున్నామని పేర్కొన్నారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు ఉండాలని, కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా బిల్లును రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే.. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని మంత్రి పొంగులేటి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు.

మిగతా 6లో..

# శ్రీశైలానికి జలకళ

- ప్రాజెక్టుకు లక్షా74వేల క్యూసెక్కుల వరద నీరు
- కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి షురూ
- సుంకేసుల, జూరాల ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత
- నాగార్జునసాగర్‌కు 67వేల క్యూసెక్కుల ప్రవాహం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా బేసిన్‌కు వరద ప్రవాహం పెరుగుతోంది. మరోపక్క తుంగభద్ర నుంచి నీటిని విడుదల చేయడంతో తెలంగాణలోని సుంకేసుల బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు సుంకేసుల బ్యారేజీ 12 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపునకు 50 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అదేవిధంగా ఎగువ కర్ణాటక, మహారాష్ట్రాలలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో జూరాల ప్రాజెక్టుకు లక్షా 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో 14 గేట్లను ఎత్తి 93 వేల క్యూసెక్కులు, విద్యుత్ కేంద్రాల ద్వారా మరో 29 వేల క్యూసెక్కుల వంతున నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 24 గంటల వ్యవధిలో ఐదు టిఎంసిల మేరకు నీరు చేరనుంది. ప్రస్తుతం జలాశయంలో 215 టిఎంసిల మేరకు నీరు చేరుకుంది. ప్రస్తుతం జలాశయంలో 215 టిఎంసిలకు గాను 175 టిఎంసిల మేర నీరు నిల్వ ఉంది.

శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి షురూ.. : శ్రీశైలం కుడి ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 31 వేల క్యూసెక్కులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణకు చెందిన లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 35 వేల క్యూసెక్కుల నీటిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. ఏపి పవర్ హౌస్ ద్వారా 16.187 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా తెలంగాణకు చెందిన లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ ద్వారా 17.2341 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

నాగార్జునసాగర్‌కు వరద : శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు 67 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ వైపునకు వదులుతున్నారు. మరో మూడు రోజుల పాటు శ్రీశైలం జలాశయానికి లక్ష క్యూసెక్కుల మేరకు వరద నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్లు శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే మోతాదులో వరద కొనసాగితే మరో మూడు రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జూరాలకు కొనసాగుతున్న వరద : కర్ణాటక జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి శనివారం 1,20,000 క్యూసెక్కుల వరద చేరుతోంది. దీంతో డ్యామ్ అధికారులు 14 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-07-2025


## ప్రతి విద్యార్థి ఇంటి ఆవరణంలో పూల మొక్కల గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి

### కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా న్యూస్: ప్రతి విద్యార్థి మొక్కలను,పూల చెట్లను పెంచి తమ ఇంటి ఆవరణంలో గార్డెన్‌ల ఏర్పాటు చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రైమరీ సెక్షన్ నందు ఒకటవ,రెండవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కుండీ లను ఏర్పాటు చేసి మొక్కలు నాటే విధానాన్ని ఉపాధ్యాయులు నేర్పించారు. ఆహ్లాద పరిచే ప్రకృతి మొక్కలను పెంచాలని అవగాహన పరిచారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడు టకు చెట్లను పెంచ వలసిన ఆవశ్యకతను ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ టీచర్లు శ్రీలత, శ్రీ రేఖ స్పెషల్ ఎడ్యుకేటర్ మోహసిన్ బేగ్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడి గూడెం గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ఈ సందర్భంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి, స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పని సరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. కాలనీలో మరింత రక్షణ కొరకు సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. అనంతరం నార్కోటిక్ డాగ్ చే గ్రామంలో అనుమానిత ప్రాంతాలను, వ్యక్తుల ఇండ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా గ్రామంలో సరైన ధృవపత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం తోపాటు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో అక్రమంగా గుడుంబా అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యక్తి వద్ద నుండి రెండున్నర లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగిందని, అదేవిధంగా రెండు బెల్ట్ షాపులో లిక్కర్ ను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఫోర్స్, మందమర్రి రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలను సహించం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర గనుల, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అవాస్తవాలైన ఆరోపణలు చేస్తూ, నిరంతరం అవాకులు చవాకులను బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే సహించేది లేదని, తగిన బుద్ధి చెబుతామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, నాయకుడు, మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య లు స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి వివేక్ అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని, తన హయాంలో అవినీతి జరగనివ్వడని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు ఆరోపించినట్లుగా చెన్నూరు పట్టణంలో రైతులకు యూరియా కొరత లేదని, ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వలు సరిపడా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ చూస్తూ సైతం గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం బిఆర్ఎస్ పార్టీ అవగాహన లేమికి నిదర్శనమని విమర్శించారు. ఇకముందు మంత్రి వివేక్ కై ఎలాంటి నిరూపించలేని ఆరోపణలు చేస్తే, ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచకొండ కమల మనోహర్ రావు, ఆసంపల్లి రాజయ్య, గోదారి రాజేష్, మాజీ ఎంపీటీసీ దుర్గం కుమార్, నాయకులు ఎగ్గడ రాయమల్లు, బచ్చలి రాములు, దుర్గం సుధాకర్, ఎండి తాజ్ లు పాల్గొన్నారు.

## అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జననేత జన్మదినాన్ని జయప్రదం చేయాలి

### మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, జననేత జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు సార్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి సూచించారు. శనివారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. జుక్కల్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పుట్టినరోజు సందర్భంగా మహమ్మద్ నగర్ మండల కేంద్రం నుంచి పిట్లం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకుడు లోక్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రమేష్ యాదవ్, కోరమండల్ సాయాగౌడ్, తోట.రాజు, సిర్నపల్లి శంకర్, అంజయ్య ,తదితరులు, ఉన్నారు.

## బిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో శ్రమదానం..



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు పోలీస్‌స్టేషన్‌లో శనివారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఈరోజు శనివారం పోలీస్ స్టేషన్ నందు శ్రమదానం నిర్వహించారు. సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటియుసి ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ అధ్యక్షతన జేఏసీ ఆధ్వర్యంలో ఏరియాలోని కేకే 5 గని పై శనివారం ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టం రద్దు చేస్తూ, నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి, కార్మిక చట్టాలు లేకుండా, కార్మిక సంఘాలు లేకుండా, వేతన కమిటీలు లేకుండా, కార్మికులను కార్మికుల సంఘాలను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని పిలుపునిచ్చాయన్నారు. సింగరేణిలో సైతం సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, నాయకులు మిట్ట సూర్యనారాయణ భీమారపు సదయ్య, సిఐటియు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఆదర్శ్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, నాయకులు ఏ వీరారెడ్డి, పోలు సంపత్ లు పాల్గొన్నారు.

## సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండండి



### ఏరియా జీఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్మిక సంఘాలు జులై 9న తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి విధులకు హాజరుకావాలని, లక్ష్యసాధనలో సంస్థకు సహకరించాలని కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జులై 9న ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ, సింగరేణి కార్మికులు సైతం దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయని, ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి సైతం కావు అన్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలను చర్చలతో పరిష్కరించుకునే అవకాశం ఉందని, అటువంటప్పుడు కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అనేది ఆలోచించి ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం కార్మికులకు తెలిసిందే అని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి సైతం ఎంతో తోడ్పాటునందిస్తుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ, సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమ్మె వల్ల సింగరేణి సంస్థకి సుమారు 76 కోట్ల రూపాయలు ఉత్పత్తి నష్టం జరిగే అవకాశం ఉందని, కార్మికులు వేతనాలు సుమారు 13.07 కోట్లు రూపాయలు కోల్పోయి, ఒక్క రోజు ఉత్పత్తి నష్టం 1.92 లక్షల టన్నులు ఉంటుందని వివరించారు. గత ఆర్థిక సంవత్సరం 2024-23లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినదని, లాభాల బోనస్, పిఎల్అర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నదని, వివిధ సంక్షేమ పథకాలను సైతం అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జులై 1 వరకు 16.26 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 16,10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడం జరిగిందని, మిగిలిన 1.64 లక్షల టన్నుల లక్ష్య సాధనకై ప్రతి రోజు శ్రమించాల్సి ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సర 2025-26 ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జులై 1 వరకు 22.4 శాతం మాత్రమే ఉత్పత్తి అన్నారు. కార్మికులందరూ జులై 9న తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాలని కోరారు.

## 12న చెట్ల తొలగింపునకు వేలం పాట

### రహదారులు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హైదరాబాద్, కరీంనగర్, చందా రోడ్డు 251/9 నుండి 255/7 కిమీ (మంచిర్యాల ఐబి నుండి శ్రీనివాస గార్డెన్) వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపులా గల 63 చెట్లను తొలగించేందుకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రహదారులు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు జూలై 12న సాయంత్రం 4 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 26లోని రహదారులు భవనాల శాఖ కార్యాలయంలో సాయంత్రం నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-07-2025


# పోడు పట్టాలిప్పించి రైతులను ఆదుకోండి...

**అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,**

**కామారెడ్డి ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు వినతి...**

**పలు సమస్యలపై కాంగ్రెస్ బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి సంజీవులు విజ్ఞప్తి...**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో పోడు రైతులు పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటవీ అధికారుల చర్యలతో ఆర్థికంగా చితికిపోతున్నారని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి ఆర్. సంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్కను సెక్రటేరి యట్‌లోని చాంబర్‌లో కలిసిన కాంగ్రెస్ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవులు మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ హయాంలో పట్టాదార్ పాసుపుస్తకాలు ఇచ్చారనీ, కానీ బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో పోడు భూముల్లో సాగుచేసుకోనివ్వకుండా వేధించారని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో హన్మాజిపేట రైతులు జక్కబ్కెలు ప్రాంతంలో పంటలు వేసుకోగా అటవీ అధికారులు పంటలను ధ్వంసం చేశారని వాపోయారు. దీంతో కొందరికి వేలల్లో, మరికొందరి లక్షల్లో పెట్టుబడి నష్టం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో స్పందించి పోడు పట్టాలిప్పించాలని, భూ భారతి చట్టం కింద న్యాయం చేయాలని, రైతు కుటుంబాలను ఆదుకోవాలని మంత్రిని కోరగా.. ఆమె పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా జీపీలకు నిధులు, పారిశుధ్య కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని, జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కరించేలా చూడాలని కోరారు. స్పందించిన మంత్రి సీతక్క.. సంబంధిత అధికారులతో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అంతకుముందు జూబ్లీహిల్స్‌లోని మంత్రి కొండ సురేఖ నివాసంలో పోడు భూముల సమస్య, అటవీ అధికారుల చర్యలపై మంత్రికి వినతి అందజేసినట్టు సంజీవులు తెలిపారు. అరవై ఎకరాల్లో పెట్టిన ప్లాంటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, అక్కడ మొక్కల పెంపకానికి అనువైన స్థలం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 30 ఏండ్లుగా పంటలు పండిస్తున్న రైతుల సాగుకు అనుమతిచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ మేరకు మంత్రి సురేఖ స్పందిస్తూ.. పోడు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎనిమిది మంది విద్యార్థులకు అవస్థత...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామ శివారులోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థినిలు ప్రతివారం వేసుకుని ఐరన్ టాబ్లెట్లతో శుక్రవారం తీవ్ర అవస్థకు గురయ్యారు.హాస్టల్ సిబ్బంది హుటా హుటిన వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. ప్రస్తుతానికి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యాధికారులు తెలిపారు.

# ఈవిఎంల భద్రత దిశగా పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం ఈవిఎం గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సిసి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

# నేర ప్రవృత్తిని విడనాడాలి..లేకుంటే తప్పవు కఠిన చర్యలు

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు తమ నేర ప్రవృత్తిని తక్షణమే విడనాడి, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, లేనిపక్షంలో అత్యంత కఠినమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో రౌడీ షీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, గతంలో చేసిన నేరాలను పక్కన పెట్టి, మంచిగా బ్రతడానికి ఇదొక అవకాశమన్నారు. రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు రాకపోతే, పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రతి రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. నేరాల వల్ల కేవలం నేరస్తులే కాకుండా వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారని, రౌడీషీటర్ల పిల్లలు వారినే అనుసరిస్తే, వారు నేరస్థులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. పూర్తిగా మారి, మంచి నడవడికతో జీవించే వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రౌడీషీటర్లు చేసే మంచి పనుల సైతం ఇకపై వారి రికార్డులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వారిలో సంపూర్ణమైన మార్పు వస్తే ఉన్నతాధికారుల సూచన మేరకు వారిపై ఉన్న రౌడీ షీట్ ను తొలగించే విషయాన్ని సైతం పరిశీలిస్తామని తెలిపారు. గతాన్ని మరిచి, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట్ టీఎన్జీవో నూతన అధ్యక్షుడిగా గోళ్ళ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని లక్షెట్టిపేట్ టీఎన్జీవో నూతన అధ్యక్షుడిగా గోళ్ళ శ్రీనివాస్ నియమితులయ్యారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో యూనిట్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఇటీవల యూనిట్ అధ్యక్షుడు ఎర్రోజుల చంద్రమౌళి గుండెపోటు హఠాత్తుగా మరణించడంతో యూనిట్ నూతన అధ్యక్షుని, ఈసీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్షెట్టిపేట్ మండలంలోని వెల్లనూర్ పంచాయతీ కార్యదర్శి గోళ్ళ శ్రీనివాస్ టీఎన్జీవో యూనిట్ నూతన అధ్యక్షుడిగా, రాజగోపాల్ ఈసీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, రాష్ట్ర కార్యదర్శి పొన్న మలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి నరేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, గవ్వల కళ్యాణ్ మాలిక్, సతీష్ ,శ్రీహరి, నాగరాజు ,మధు, సత్యనారాయణ, రాజశేఖర్ , సంజీవరాణి, సుజాత, వెంకటేష్ ,సునీత రాణి, సద్గుణ యూనిట్ కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని సీ ఈ ఆర్ క్లబ్ ప్రాంతంలో శనివారం పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ తో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వ హించి, రెండు కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరి మానా విధించారు.పట్టణ ఎస్ఐ ఎస్ రాజ శేఖర్ మాట్లాడుతూ,ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడప కూడదని సూచించారు.తప్పనిసరిగా బండి పత్రాలు దగ్గర ఉ ంచుకోవాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా వాహనాన్ని నడిపి, గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.ఈ కార ్యక్రమంలో బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది విశ్వనాథ్, రాజేందర్,హెడ్ కానిస్టేబుల్ మోయిన్, హోంగార్డు శ్రావణ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త ఖాదర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాన్సువాడ ఖాదర్ నాన్న ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తన అనుచరగానంతో కలిసి శనివారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి తోపాటు మాసాని శ్రీనివాస్ రెడ్డి , పాత బాలకృష్ణ , కొత్తకొండ భాస్కర్ , తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఖాదర్ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు .

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను విస్మరించొద్దు

**- వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచే గుర్రాలకే టికెట్ ఇవ్వాలి.**

**గిరిజన కాంగ్రెస్ నాయకులను కాపాడుకోవాలి**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బబ్ సింగ్ నాయక్**




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతారాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు బబ్ సింగ్ నాయక్ మాట్లాడుతూహౌతుంగతుర్తి స్థానిక ఎమ్మెల్యే మందుల సామిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మర్చిపోకూడదని సూచించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మన్ననలతో పార్టీకి ఎంతో సేవ చేశారని కొనియాడారు. కావున సీనియర్ నాయకులు లేకపోతే కాంగ్రెస్ పార్టీ లేదని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఎవరికి అన్యాయం చేయని వ్యక్తి అని అన్నారు. మందుల సామెల్ అంటే నియోజకవర్గం లో ఎనలేని అభిమానం ఉందని గుర్తు చేశారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిచే గుర్రాలకే టికెట్ ఇవ్వాలని సూచించారు. సొంత పార్టీలో వ్యక్తిగత తగాదాలతో కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నం అవుతుందని అన్నారు. కావున ఈ పరిస్థితులను ఎమ్మెల్యే వెంటనే అరికట్టాలని తెలియజేశారు. ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోకపోయినా కాంగ్రెస్ పార్టీకి తుంగతుర్తి లో తీరని నష్టం జరగబోతుందని గుర్తు చేశారు. తుంగతుర్తి మండల శాఖ ఇలాంటి విషయాల పైన సరైన దృష్టి పెట్టి, సమన్వయం చేసి కార్యకర్తలకు న్యాయం చేయాలని అన్నారు. అంతేకాకుండా గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో ఏళ్లుగా పార్టీ నే నమ్ముకుని పనిచేస్తున్నారని అన్నారు. కావున వారిని గుర్తించి అన్ని విధాల సమన్యాయం చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ నీ కోరుతున్నాను అని తెలిపారు.

# మహిళా సంఘాలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**ఐకెపి ఏపిఎం గంగరాజు**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శనివారం రోజు మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఏపీఎం గంగరాజు మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని ఆయన అన్నారు. సంఘంలోని మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రతినెలా సంఘ సమావేశాలు నిర్వహించి రుణాల చెల్లింపులు సమీక్షించాలని ఆయన చెప్పారు. నెలసరి లెక్కలు రిజిస్టర్ సంఘాల ఆర్థిక లావాదేవీలను సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఆర్పీలు పుష్పారాణి, సంగీత, సీసీలు భూమయ్య,రాజు,కాంత రెడ్డి, రాజయ్య,సిహెచ్ రాజయ్య,రాజేశ్వర్ మండల సమైక్య కోశాధికారి కవిత గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఎమ్మార్పీఎస్ బాన్సువాడ మండల కన్వీనర్ అప్పా బజార్ దొబ్బల గంగాధర్**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూలై 7న సోమవారం నాడు బాన్సువాడ డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ మండల కన్వీనర్ అప్పా బజార్ దొబ్బల గంగాధర్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు, పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ,30 ఏళ్ల ఉద్యమ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.అలాగే ర్యాలీలు, సభ లు, సమావేశాలు నిర్వహించి ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేసిన త్యాగాలను, పోరాటాలను స్మరించుకుంటూ ముందుకు వెళ్లే మార్గాలను అన్వేషించుకోవాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

TIMES OF VARTHA (06-07-2025)_times of varha main (13-2).qxd 7/6/2025 5:27 AM Page 4



# యువత, ఎన్సిసి క్యాడెట్స్ దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి

**నిజామాబాద్ ఎన్సిసి 12వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ విష్ణు పి నాయక్**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విజేతలకు బహుమతులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






ఈ తరం యువత, ముఖ్యంగా ఎన్సిసి క్యాడెట్స్ క్రమశిక్షణను అలవర్చుకుని దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని నిజామాబాద్ 12వ ఎన్సిసి తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ విష్ణు ప్రసాద్ నాయర్ సూచించారు. జూన్ 27 నుంచి ఈనెల 6 వరకు పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో క్యాంప్ కమాండింగ్ ఆఫీసర్ విష్ణు పి నయర్ పర్యవేక్షణలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ పది రోజులు శిక్షణ శిబిరంలో క్యాడెట్లను ఆల్ఫా, బ్రావో, చార్లీ, డెల్టా నాలుగు కంపెనీలుగా విభజించి ఫైరింగ్, బెస్ట్ క్యాడెట్ ఖో ఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విజేతలకు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి చేతుల మీదుగా విజేతలకు మెడల్స్ బహుకరించారు. ఈ క్యాంప్ లో 600 మంది సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్, జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్ క్యాడెట్లు పాల్గొన్నారు. వీరికి వెపన్ ట్రైనింగ్, పర్సనల్ హైజీన్, మ్యాప్ రీడింగ్, ఎఫ్ సి బి సి, డ్రిల్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆయా బృందాలుగా ఏర్పడి అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కమాండెంట్ లెఫ్ట్ కల్నల్ విష్ణు ప్రసాద్ నాయర్ మాట్లాడుతూ ఈ పది రోజుల్లో నేర్చుకున్న విషయాలు సబ్జెక్ట్ ఏదైతే ఉందో సర్టిఫికెట్ ఎగ్జామ్ లో రాణించాలని, త్వరలో రిపబ్లిక్ డే సెలక్షన్స్ కూడా నిర్వహించబడతాయన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని యువత ముఖ్యంగా ఎన్సిసి క్యాడెట్స్ క్రమశిక్షణతో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు, పిఐ సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్స్, సివిలియన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సెంచరీ అడ్మిషన్లు దాటిన దేవునిపల్లి ఉన్నత పాఠశాల



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి /బిక్కనూర్

కామారెడ్డి పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 2025-26లో 100 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. డీఈవో రాజు వందో అడ్మిషన్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్ ను, ఉపాధ్యాయ బృందం పని తీరును డీఈవో అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవునిపల్లి మాజీ ప్రజా ప్రతినిధులు నిట్టు వెంకట్రావు,పోలీసు కృష్ణాజీ రావు, కాసర్ల స్వామి,పెద్దోళ్ల రజినీకాంత్ రావు, కాసర్ల రవీందర్, ద్యావరి నరేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జంగం శ్రీశైలం, సాయిలు, రాజు ప్రభులింగం, భవాని,మానస,దత్త శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడానికి శనివారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. కేంద్రీయ విద్యాలయం రాష్ట్ర కమిషనర్ మంజునాథ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.పాఠశాల ప్రారంభం కావడానికి తాత్కాలిక భవనంతో పాటు శాశ్వత భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు, స్థానిక తహసీల్దార్ ముజీబ్ తో పాటు రెవెన్యూ, విద్యాశాఖ, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# వండ్రికల్ తాండలో అసంపూర్తి అంగన్వాడి భవనం

**పదేళ్లుగా నిరీక్షణ, పగులుతున్న గోడలు!**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి





గాంధారి మండలం వండ్రికల్ తాండలో దశాబ్ద కాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనం పై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు పదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ భవన నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తుకు ఆలంబన కావాల్సిన అంగన్వాడీ భవనం నిర్మాణం దశాబ్ద కాలంగా నత్తనడకన సాగుతోందని తెలిపారు. నిర్మాణం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు దీనిని పూర్తి చేసేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనం ఇప్పుడు శిథిలావస్థకు చేరుకుందని, గోడలకు పగుళు రావడంతో కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ఈ అంగన్వాడీ భవనం కోసం పదేళ్లుగా ఎదురుచూస్తున్నాం.నిర్మాణం పూర్తవక పోగా, ఉన్నది కూడా పాడైపోతోంది. అధికారులు వచ్చి దీనిని పట్టించుకోవట్లేదు," అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే స్పందించి, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేసి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన

**తెలంగాణ మాల సంఘం ప్రతినిధులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను శనివారం నాడు కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సంద ర్భంగా దళిత నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 78 సంవ త్సరాలు గడిచిన దళితులు ఇంకనూ వివక్షను అను భవి స్తున్నారు. కొన్ని చోట్ల ఇతర కులస్తులు దళితుల భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నారు, మరికొన్ని చోట్ల రాజకీయ పలుకుబడి, ధన బలం లేని దళితులపై దాడులు, లైంగిక వేధింపులు, కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణ వంటివి జరుగుతున్నాయి. ఇలాజరుగుతున్న భూమి విషయంలో కొందరు రెవిన్యూ అధికారులు, కొందరు పోలీస్ అధికారులు ముందు తమ గోడును వెళ్ళబోసుకున్న దళితులపై చిన్న చూపు చూడటం,పట్టించుకోక పోవడం, నిర్లక్ష్యం చేయడం వలన కోర్ట్ కు వెళ్లే స్తొమత లేక, స్టేషన్‌లలో న్యాయం జరగక దళితులు మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున దళితులకు సత్వరం న్యాయం జరిగేవిధంగా దృఢ హెచ్చరికలు జారిచేయాలని విన్న వించారు.మాల సంఘం జిల్లా అధ్యక్షులు తోపాటు సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

# వెంకటరమణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో గల శ్రీ శక్తి ఎంటర్ప్రైజెస్ నందు ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఇట్టి షాప్ యజమాని వెంకట రమణని శనివారం పరామర్శించి వారికి అండగా ఉంటానని చెప్పి మనోధైర్యాన్ని ఇచ్చిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కల్యాణోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

శనివారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలం, జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొండమా చార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతినెలా స్వాతి నక్షత్రం రోజున ఈ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది.అనంతరం పల్లకీ సేవ,అన్నదానం, సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఓ వేణు, భక్తులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాసర త్రిపుల్ ఐటీ ప్రవేశాల్లో ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బాసర ఐఐఐటీ- 2025 ప్రవేశాల్లో పీఎంశ్రీ పట్టణ మోడల్ (ఆదర్శ) పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు మొదటి దశలోనే బాసర ఐఐఐటి లో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. బాసర త్రిపుల్ ఐటి లో ప్రవేశం పొందిన వారిలో పాఠశాలకు చెందిన సిహెచ్ సిరి, ఆఫ్రీన్, సఫ్రీన్, సోఫియా ప్రేరణ, అశ్విక్ తేజ్ లు కలరు ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, జిల్లా నుండి మొత్తం 30 మంది విద్యార్థులు బాసర త్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించగా, అందులో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలకు విద్యార్థులు ఐదుగురు ఉండడం చాలా గర్వకారణమన్నారు.

# స్విమ్మింగ్ పూల్ ను సందర్శించిన డివైఎస్ఓ పవన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా యువజన క్రీడల కార్యాలయ పరిధిలోని స్విమ్మింగ్ పూల్ ను డి వై ఎస్ ఓ బి. పవన్ కుమార్ సందర్శించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం సుభాష్ నగర్ లోని స్విమ్మింగ్ పూల్ పరిసరాలను పరిశీలించారు. స్విమ్మింగ్ పూల్ నిర్వహణ విధి విధానాల కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్విమ్మింగ్ పూల్ ను వినియోగించుకుంటున్న వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట స్విమ్మింగ్ పూల్ కోచ్ మహమ్మద్ ఫరూక్ ఉన్నారు.

# డీఈవో ను అభినందించిన తపస్ ఉపాధ్యాయ సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

త్రిబుల్ ఐటీ సీట్లు సాధించడంలో రాష్ట్రం లోనే నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రీనాథ్, రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, మధుసూదన్, రాజ్ కుమార్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యరంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి

**యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధన్పాల్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజ్ రియంబర్స్మెంట్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం బకాయిలను విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే స్కాలర్షిప్, ఫీజు నెంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లడానికి అవసరమగు సర్టిఫికెట్స్ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల దగ్గర ఉండటం వలన వారు అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతున్నారని వాపోయారు. అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగాన్ని బలోపేతం చేయడం వల్లనే సాధ్యమవుతుందని చరిత్ర చెబుతున్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు చిన్నపాటి వర్షానికి చెరువులను తలపించే రకంగా చాలా దీన స్థితిలో ఉన్నాయని ఈ సమస్యల తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, పెండింగ్ లో ఉన్న బకాయిల విడుదల చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్, నాయకులు మారుతి, వేణు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-07-2025
5

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం**

**పురోగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ**

**చర్యలపై దిశా నిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్ధీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



ఇళ్ళ మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందు బాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు విని యోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని మార్గనిర్దేశం వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు వన మహోత్సవం విజయ వంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్‌గా ఆకుల అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ గా నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు ఆకుల అశోక్ ఎన్నికయ్యారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అను బంధ సంస్థ అయిన నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ 2025 - 2027 సంవత్సర నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల అధికారులు ధర్మపురి సురేందర్, బెజ్జగం అశోక్, రాజ్కుమార్ సుబేదార్ తెలిపారు. ఈ సందర్భంగా 2025 - 27 సంవత్సరానికి గాను ట్రస్ట్ చైర్మన్గా ఆకుల అశోక్, వారి కార్యవర్గ బృందలో వైస్ చైర్మన్ గా కమల్ ఇనాని, కార్యదర్శిగా జ్ఞాన ప్రకాష్, కోశాధికారిగా బాస ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా హీతెన్ బిమాని, వెలమ ధీరజ్ రెడ్డి, జి. బాబురావ్ కొనసాగుతారని అన్నారు. ట్రస్ట్ అనునది క్లబ్ కు సహకారంగా ఉంటుందని, క్లబ్బులో ట్రస్ట్ నియమానుసారంగా క్లబ్ లో నుంచి సభ్యులను ట్రస్ట్ కు ప్రతిపాదించి ఎన్నుకోవడం జరుగు తుందన్నారు. పత్రికా సమావేశంలో ట్రస్టు మాజీ చైర్మన్ వేది ప్రకాష్ మిట్టల్, కార్య దర్శి జితేంద్ర మలాని, క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, మాజీ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు, కార్యదర్శి గంగారెడ్డి, క్లబ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సమీక్ష సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశం అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్ సమక్షంలో నిర్వహించారు. తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గురించి కార్యవర్గానికి తెలియపరిచారు. అనంతరం నూతనంగా నిర్వహించే కార్యక్రమాలకి సంబంధించిన రూపం కల్పనకై కార్యవర్గం పలు సుచనలు సలహాలు అందించారు. తమ సంస్థ సేవ కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుజాత సుర్యరాజ్, గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ మద్ది గంగాధర్, యం.వి. సుజాత రెడ్డి, ఐలేని సంతోష్ రెడ్డి, దర్శనం రాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులను విద్యా అర్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలి



**కుటుంబాలతో కలిసి హక్కులను సాధించుకుందాం**

**టీవీఏసి జేఏసీ జిల్లా చైర్మన్ సుజాయిత్ అలీ**

**జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను వారి విద్యా అర్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని టీవీఏసీ జేఏసీ చైర్మన్ సుజాయిత్ అలీ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా టీవీఏసి జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ తలపెట్టిన నిరవధిక సమ్మె పోస్టర్ను నిజామాబాద్ జిల్లాలో టీవీఏసి జేఏసీ జిల్లా చైర్మన్ సుజాయత్ అలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను వారి విద్యా అర్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని, ఒకే సంస్థలో ఒకే రూల్ అమలు పరచాలనీ టీవీ ఏసి జెఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు ప్రతి ఆర్టిజన్ వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొని మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో టీవీఏసి జేఏసీ కన్వీనర్ బట్టు గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లూరి నరేష్, ట్రెజరర్ పాకాల మహేష్, కో కన్వీనర్ రాములు, డిచ్పల్లి డివిజన్ చైర్మన్ కన్వీనర్ రవీందర్, రాంప్రసాద్ జిల్లా నాయకులు జాదవ్ మురళి కుమార్, సాయిబాబా, ప్రసాద్, రాజు, రాము, వేణు గోపాల్, శివ, సాయిబాబా, మోహన్, శ్రీనివాస్, శశి, మనోహర్, కార్మికులు పాల్గొన్నారు.

# వరల్డ్ పోలీస్ గేమ్స్ లో మొహమ్మద్ బాబాకు బ్రాంజ్ మెడల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ బాబా షాట్ పుట్ ఈవెంట్లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశంలోని బర్మింగ్ హామ్ అలభామాలో నిర్వహిస్తున్న - 2025 పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో భాగంగా 35 ఏళ్ల పై కేటగిరిలో ఆయన ప్రాతినిధ్యం వహించాడు. అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి మెడల్ ను సొంతం చేసుకున్నాడు. కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో ఆయన విధులు నిర్వర్తిస్తూ ప్రపంచ పోలీసు క్రీడల్లో ప్రాతినిధ్యం వహించి మెడల్ సాధించడం పట్ల పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# డి వై ఎస్ ఓ పవన్ ను సన్మానించిన యోగ సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా యువజన క్రీడల అధికారిగా నియమితులైన పవన్ కుమార్ ను యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా పాత కలెక్టరేట్ మైదానంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్, ఏసీబీ సీఐ నగేష్, అధ్యక్షురాలు ఐశ్వర్య కళే, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సెక్రటరీ గంగాధర్, కోశాధికారి కమల వాణి, యోగ సభ్యులు లోహిదాస్, సంగీత, రామచందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్‌ల ఐఎస్ఓలుగా సుజాత, స్రవంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజ సేవా కార్యక్రమాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఇన్నర్ వీల్ క్లబ్ ల ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్లుగా సుజాత పాండు, డాక్టర్ స్రవంతి చిద్రవార్ ఎన్నికయ్యారు. ఇదివరకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలుగా సుజాత పాండు, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షురాలుగా డాక్టర్ స్రవంతి వ్యవహరించారు. అయితే వీరు ఈ ఏడాదికి గాను నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్య క్రమాలను పర్యవేక్షించనున్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు క్లబ్ ల బలోపేతానికి సలహా సూచనలను ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా వీరు తమ క్లబ్ ల ఫ్లాగ్ లను ఎక్స్ఛేంజ్ చేసుకున్నారు. నూతనంగా ఐఎస్ఓలుగా ఎన్నికైన వీరిని క్లబ్ సభ్యులు అభినందించారు.

# నారాయణ పాఠశాలలో "రెడ్ కలర్ డే సెలబ్రేషన్"






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్ "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే" నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులంతా రెడ్ కలర్ దుస్తులు ధరించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఏజిఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపాల్ చందన, కో-ఆర్డినేటర్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ తిరుమల పాల్గొని చిన్నప్పటి నుంచే చిన్నారులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రంగుల ప్రత్యేకత విశిష్టతపై అవగాహన అయ్యేవిధంగా బోధించాలని తెలిపారు.

# మినార్ పల్లిలో భర్తను హత్య చేసిన భార్య..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం మినార్ పల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి భర్తను భార్య హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. దేశ్య నాయక్ ను అతని భార్య సాలుబాయి గొంతుకోసి హత్య చేసింది. భార్య భర్తల మధ్య విభేదాలు ఎక్కువ అవడంతో రాత్రి ఇంటి నుంచి అరుపులు, కేకలు వినిపించడంతో పక్కనే ఉన్న వారు అక్కడికి పరుగెత్తారు. అప్పటికే దేశ్య నాయక్ తీవ్ర గాయాలపాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. స్థానికులు బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేశ్య నాయక్ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న బోధన్ రూరల్ పోలీసులు నిందితురాలైన సాలుబాయిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
06-07-2025


# రావినూతల అభివృద్ధికి డిప్యూటీ సీఎం భట్టి హామీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రావినూతల గ్రామ అభివృద్ధి పనులపై శనివారం కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ గ్రామంలో చేపట్టాల్సిన సిసి రోడ్లు, బడి తండా-ముత్యాలమ్మ గుడి వరకు బీటి రోడ్డు, లింకు రోడ్ల నిర్మాణంపై వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి రవి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎస్‌కే జానీ పాషా, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ బడే, సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, బంధం సైదులు, జోనబోయిన గోవిందు తదితరులు పాల్గొన్నారు. ఈ వినతిపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



## 100 సీట్లు పక్కా..

(మొదటి పేజీ తరువాయి)..



గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ఏమైందని ఆయన కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ప్రతి ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రైతులను మోసగించినందున వారి ఉసురు సర్కారుకు తగులుతుందన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, సర్కారు బికారీ అయ్యిందని అధికారంలో ఉన్న వారు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సంపన్న తెలంగాణను పేద తెలంగాణగా మార్చారని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఆయన తెలిపారు.

యూరియా మింగారా? : కేంద్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నా, కేంద్రంలో ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి అన్యాయమే జరుగుతున్నదని, అదనంగా నిధులేమి తేవడం లేదని కాంగ్రెస్ విమర్శించడాన్ని రామచందర్ రావు ప్రస్తావిస్తూ, పన్నెండు లక్షల కోట్ల రూపాయల నిధులు తెలంగాణకు తెచ్చినట్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పదెపదే చెబుతున్నారని అన్నారు. రైతుల కోసం కేంద్రం రెండు లక్షల టన్నుల యూరియా ఇస్తే ఏమి చేశారు?, మింగారా, తిన్నారా? అంటూ ఆయన కోపంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ సంతోషంగా ఉంటే ఇటీవల రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించారని, కాంగ్రెస్ ఘోరంగా ఎందుకు ఓడిపోయిందని ఆయన ప్రశ్నించారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో రెండు స్థానాల్లోనే కాంగ్రెస్ గెలుపొందిందని అన్నారు.

కవిత చెప్పాల్సిన అవసరం లేదు

బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్ళడమే బిజెపి నూతన రథసారధి బాధ్యతగా తీసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పడాన్ని ఓ విలేఖరి ప్రశ్నించగా, ఏయే బాధ్యతలో చేపట్టాలో కవిత తనకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిసి రిజర్వేషన్లు ఎందుకు గుర్తు రాలేదని ఆయన ప్రశ్నించారు.

పోస్టర్లు అంటించా.. సైకిల్‌పై తిరిగాను : ఇదిలాఉండగా రామచందర్ రావు తన గతాన్ని గుర్తు చేసుకుంటూ తాను బిజెపిలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్ష పీఠాన్ని అధిష్టించడం సంతోషంగా ఉందన్నారు. లోగడ తనను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న రోజుల్లో సైకిల్‌పై తిరిగే వాళ్ళమని, పార్టీ పోస్టర్లు గోడలకు అంటించేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు. పోలింగ్ కేంద్రం స్థాయి కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగిన తనకు పార్టీ జాతీయ నాయకత్వం అధ్యక్షునిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

## మల్లు నందిని విక్రమార్కని కలిసిన రావినూతల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ని హైదరాబాద్ ప్రజా భవన్‌లో శనివారం రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, ఉపాధ్యక్షులు ఎస్ కే బడే, మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్ కే జానీ పాషా, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, గ్రామంలో పలు సమస్యలపై వివరించారు

## ఘనంగా కార్తీక్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు అక్కలేళ్ల మోనా కుమారి కుమారుడు లేళ్ల కార్తీక్ జన్మదినం సందర్భంగా రాయన్నపేట గ్రామంలోని బీసీ ఎస్సీ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలతో కేక్ కట్ చేయించి పిల్లలకు చాక్లెట్ లు పంచి పెట్టారు, అనంతరం మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరావు, బోనకల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మార్పులు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చింతకాయల సతీష్ , మందా సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పువ్వాళ

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని



చింతకాని మండల పరిధిలోని చిన్నమండల గ్రామానికి చెందిన యువకులు కాసిమల నాగగోపి (23) నందకిషోర్(19) అకాల మరణాన్ని తెలుసుకొని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వారి మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ వారి వెంట చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరసగాని వెంకట్రాములు, చింతకాని మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మరీదు రామకృష్ణ, మండే శ్రీనివాసరావు, మోచర్ల చంద్రశేఖర్,జానీ, విజయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డీసీఇబీ కార్యదరి కనపర్తికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

జిల్లా ఉమ్మడి పరీక్ష విభాగానికి కార్యదర్శిగా నియమింపబడిన నాగులవంచ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు డీసీఇబీ కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టే సందర్భాన్ని పురస్కరించుకొని అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విషయ నిపుణులు, డిఆర్పి బృందం, అన్ని సబ్జెక్ట్ ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డిసిఇబి రోటరీ నగర్ కార్యాలయంలోవారిని సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గత డిసిఇబి కార్యదర్శి నారాయణ ,నేలకొండపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ , తల్లాడ మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ , తుంగతుర్తి సుబ్బారావు ,పీజీ హెడ్మాస్టర్ పెద్దమండవ, మిత్ర బృందం హాజరై వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న సుదీర్ఘ అనుభవం నేపథ్యంలో కోవిడ్ ఆన్లైన్ తరగతుల నిర్వహణ రాష్ట్రంలోనే ప్రధమంగా నిర్వహించి విద్యారంగ పురోగతికి కృషిచేసిన అనుభవంతో ఇప్పుడు కూడా అదే స్థాయిలో శక్తి వంచన లేకుండా కృషిచేసి విద్యా రంగ సంక్షేమానికి కృషి చేస్తానని కనపర్తి తెలియజేశారు.

## దిమ్మె నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మార్పీఎస్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం వందనం గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మె నిర్మాణ పనులను పరిశీలించి తక్షణమే దిమ్మెను పూర్తిచేసి ఏడవ తారీఖున జరిగే 31 ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ నిర్వహించాలని వారిని కోరడం జరిగింది మండల కమిటీ ఎమ్మార్పీఎస్.

## మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)..

స్పిల్ వే ద్వారా 92,890 క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,571 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 1,24,710 క్యూసెక్కుల వరద బయటకు వెళు ్తన్నది. కాగా, జూరాల డ్యామ్ పూరిస్తాయి నీటి మట్టం 318.518 మీటర్లు ఉండగా%% ప్రస్తుతం నీటి మట్టం 317.390 మీటర్లు వద్ద ఉన్నది. మొత్తం నీటి నిల్వ సామర్థం 9.657 టిఎంసిలకుగాను ఇప్పుడు 7.445 టిఎంసిలు ఉన్నాయి.

## నేను రెఢీ..

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ మార్చారనీ, రూ.30 వేల కోట్ల మత్స్య సంపద సృష్టించారని తెలిపారు. ఫ్లోరైడ్ మహమ్మారిని తరిమికొట్టారన్నారు. రైతు డిక్లరేషన్‌లో ఒక్క హామీని రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని విమర్శించారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది రేవంత్ సర్కార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొండబాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన కాసిమల్ల వెంకట్ కుమారులు నాగ గోపి,నందకిషోర్ లు ప్రమాదవశాత్తు చిన్న మండ మున్నేరులో గల్లంతై మరణించడంతో వారి భౌతిక కాయాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, చింతకాని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య, చింతకాని బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగగోపి, నందకిషోర్ భౌతికాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన కాశిమల చిన్నవెంకటి సుభద్ర కుమారులు నిన్న శుక్రవారం సాయంత్రం చిన్నమండవ గ్రామ సమీపంలో ఉన్న మున్నేరులో పడి ప్రమాదశాత్తు మరణించారు. వారి మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యవ్వన కుమారులు కోల్పోవడం చాలా బాధాకర విషయం అని తెలియజేశారు. తల్లిదండ్రులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్ రావు,కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, ,చిన్న మండల గ్రామ శాఖ అధ్యక్షులు పరసగాని వెంకట్రాములు, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్ , ఎస్కే కాసిం , మరీదు రామకృష్ణతదితరులు పాలుగోన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కాజా వెంకటేశ్వర్ రావు కుమారుడు స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని శనివారం నాడు పరామర్శించిన మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. అయిన వెంట బాన్సువాడనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విద్యుత్ సబ్ ఇంజనీర్‌కు వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ రెవెన్యూ పరిధిలో వ్యవసాయ నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారంను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయగా అట్టి ట్రాన్స్ఫారం తిరిగి త్వరగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు, స్థానిక బిజెపి నాయకులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్ కు వినతిపత్రం అందించారు. మిర్చి పంట కోసం విత్తనాలు నాటి ఉన్నాయని, నీరు లేకపోతే అవి మొలకెత్తక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, కావున విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్ఫారం మరమ్మతులు జరపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్,గ్రామ రైతులు నరసింహారావు,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్నవారిని పరామర్శించిన నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రావినూతల గ్రామానికి చెందిన కొత్తపల్లి దానేలు, తాళ్లూరి శ్యాంబాబు, తాళ్లూరి వెంకటి హైదరాబాద్‌లోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతు న్నారు. వారిని శుక్రవారం పరామర్శించిన గ్రామ సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి రవి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎస్‌కే జానీ పాషా, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్‌కే బడే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేబ్రోలు మల్లికార్జున్, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బంధం సైదులు తదితరులు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

